క్లుప్తంగా

గృహప్రవేశాలకు సిద్ధం కండి



గరుడుబిల్లి సచివాలయంలో గృహలబ్ధిదారులతో సమావేశమైన ఎంపీడీఓ హరిహరరావు

బొండపల్లి: జగనన్న లేఅవుట్లలో వివిధ దశల్లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసి, గృహప్రవేశాలకు సిద్ధం కావాలని లబ్ధిదారులకు ఎంపీడీఓ ఎస్.హరిహరరావు సూచించారు. మండలంలోని గరుడుబిల్లి, బొండపల్లి సచివాలయాల పరిధి గ్రామాల్లో ఇళ్ల పట్టాలు పొందిన లబ్ధిదారులతో ఆయా సచివాలయాల్లో బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంకా ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించని వారు ఉంటే తక్షణమే పనులు మొదలుపెట్టాలని సూచించారు. నిర్మాణాలకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తోందని, నిర్మాణల దశల ఆధారంగా బిల్లులు చెల్లిస్తోందని చెప్పారు. అవసరమైతే డ్వాక్రా సంఘాల సభ్యులకు స్త్రీనిధి రుణాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొద్దల చిన్నంనాయుడు, పంచాయతీ కార్యదర్శి కె.ఎర్రినాయుడు తదితరులు పాల్గొన్నారు.

రామాలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

దత్తిరాజేరు: మండలంలోని భూపాలరాజపురంలో కోదండ రామస్వామి ఆలయ పునర్నిర్మాణానికి ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, గ్రామస్తులతో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్తులు అంతా ఒక్కటై రామాలయం పునర్నిర్మాణానికి ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఆలయ నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి ఆర్థిక సహాయం అందించేం దుకు తనవంతు కృషి చేస్తానని చెప్పారు సర్పంచ్ నేరేడుబిల్లి గురునాయుడు, ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు, జెడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, వైఎస్సార్‌సీపీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, మండల జేసీఎస్ కన్వీనర్ ఫణీంద్రుడు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఎల్ఐపీ అమలు తీరు పరిశీలన



ఉపాధ్యాయులకు సూచనలు చేస్తున్న రాష్ట్ర బృందం

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి ఉన్నత పాఠశాలలో ఎల్ఐపీ(లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్) ప్రోగ్రాం అమలు తీరును స్టేట్ రిసోర్స్ పర్సన్‌ల బృందం బుధవారం పరిశీలించింది. బృంద సభ్యులు వి.విశ్వేశ్వరరావు, సీహెచ్.ఎన్.దొర ఉపాధ్యాయుల బోధనను పరిశీలించి, విద్యార్థుల విద్యాసామర్థ్యాన్ని పరీక్షించారు. ఎల్ఐపీని మరింత మెరుగ్గా అమలు చేసేందుకు ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. వారి వెంట హెచ్ఎం బి.లీలాకుమారి, సహ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

హెచ్ఐవీపై అవగాహన

కొత్తవలస: మండలంలోని వీరభద్రపురంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు కళాజాత బృందాలు హెచ్ఐవీపై బుధవారం అవగాహన కల్పించాయి. హెచ్ఐవీ రోగులపై వివక్షత చూపరాదని వివరించారు. అలాగే హెచ్ఐవీ ఎలా సంక్రమిస్తుందో.. సోకకుండా ఎలా వ్యవహరించాలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు గేదెల త్రినాథర్తి, సామాజిక కార్యకర్త పి.మాధవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

కాజ్‌వే నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

వేపాడ: మండలంలోని కొండగంగుబూడి పంచాయతీ కేంద్రం నుంచి సారవానిపాలెం, సంగంవలస వెళ్లే రోడ్డులో ఇసుక గెడ్డపై కాజ్‌వే నిర్మాణానికి ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు బుధవారం శంకుస్థాపన చేశారు. కాజ్‌వే లేకపోవడంతో వర్షాకాలంలోగెడ్డదాటి రాకపోకలు సాగించేందుకు అవస్థలు పడుతున్నామని గిరిజనులు గతంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే స్పందించి ఉపాధి హామీ పథకం నుంచి రూ. 36 లక్షలు కాజ్‌వే నిర్మాణానికి మంజూరు చేయించారు.ఏపీ పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో మార్చి నెలాఖారునాటికి కాజ్‌వే నిర్మాణం పూర్తి చేయిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. డీసీసీబీ చైర్మన్ చినరామునాయుడు, ఎంపీపీ సత్యవంతుడు, ఏఎంసీ చైర్‌పర్సన్ కస్తూరి, వైస్ ఎంపీపీ దాయిరి ముత్యాలమ్మ, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు జగ్గుబాబు, డీఈ సోమునాయుడు, ఏఈఈ మహమ్మద్ ఆలీ, కాంట్రాక్టర్ వై.ఎస్.సురేంద్ర, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వలంటీర్ల సేవలు అమోఘం

- 'వలంటీర్లకు వందనం' లో గజపతినగరం, ఎస్.కోట ఎమ్మెల్యేలు అప్పలనరసయ్య, శ్రీనివాసరావు



దత్తిరాజేరు: అవార్డులు అందుకున్న వలంటీర్లతో ఎమ్మెల్యే అప్పలనరసయ్య



గజపతినగరం రూరల్: వలంటీర్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

గజపతినగరం రూరల్: ప్రభుత్వానికి, ప్రజలకు మధ్యవారధులుగా ఉంటూ వలంటీర్లు అందిస్తున్న సేవలు అమోఘమని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం 'వలంటీర్లకు వందనం' కార్యక్రమం నిర్వహించారు. అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సేవారత్న అవార్డుకు ఎంపికైన వలంటీర్లు లెంక వాసుదేవరావు, మారోతు చెల్లయ్యమ్మ, గంద్రేటి రూప, పోలిపిల్లి సూర్యలత, గిడిజాల హిమసుందరరావును సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్యం సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి నెలకొల్పిన సచివాలయ, వలంటీర్ వ్యవస్థలతో సాకారమైందన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు వలంటీర్లు అందించిన సేవలను దేశమంతా కొనియాడిందని గుర్తుచేశారు. అర్హులందరికీ పార్టీల కతీతంగా పథకాలు అందించడంలో వలంటీర్ల కృషి అభినందనీయమన్నారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా అవినీతి రహిత పాలన అందుతోందని అన్నారు. జెడ్పీటీసీ గార తవుడు, ఎంపీడీఓ జయంత్ ప్రసాద్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వెంకటరావు, పీఏసీఎస్ చైర్మన్ కరణం ఆదినారాయణ, వైస్ ఎంపీపీ కర్రి దేవి, మండల నాయకులు బెల్లాన త్రినాథ్, మండల సురేష్, సామంతులు పైడిరాజు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

వలంటీర్లదే కీలక పాత్ర

దత్తిరాజేరు: ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను లబ్ధిదారులకు చేరవేయడంలో వలంటీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీడీఓ చంద్రకుమారి అధ్యక్షతన బుధవారం 'వలంటీర్లకు వందనం' కార్య క్రమం నిర్వహించారు.సేవావజ్ర, సేవా రత్న అవార్డులకు ఎంపికైన వలంటీర్లు టి.వెంకటరమణ, ఆర్.సునీత, ఏ.సత్యారావు, ఎస్.భవాని, ఎరకమ్మ, సీహెచ్.సంతుతో పాటు సేవా మిత్ర అవార్డులకు ఎంపికైన వలంటీర్లను ఎమ్మెల్యే సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వలంటీర్, సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రతి కటుంబానికి పథకాలు, ప్రభుత్వ సేవలు పారదర్శకంగా అందుతున్నాయన్నారు. ఈ రెండు వ్యవస్థలు ప్రభుత్వానికి ఎంతో మంచి పేరు తీసుకువచ్చాయన్నారు. ఎంపీపీ గేదెల సింహాద్రిఅప్పలనాయుడు, జెడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, వైఎస్సార్‌సీపీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, వైస్ ఎంపీపీలు బమ్మిడి అప్పలనాయుడు,మిత్తిరెడ్డి రమేష్, ఎమ్మెల్యే కుమారుడు బొత్స గురునాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు సుమల శ్రీను, ఏఎంసీ వైస్ చైర్మన్ మండల శ్రీను, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు రాపాక కృష్ణమూర్తి, జిల్లా నాయకులు కడుబండి రమేష్‌నాయుడు, జిల్లా టెలీకాం బోర్డు మెంబర్ దత్తి చిరంజీవి, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

సంతోషంగా ఉంది..



సీఎం జగన్ నెలకొల్పిన వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు సేవచేసే యోగం కలిగింది. నేను ప్రతీ నెల పింఛన్లు సకాలంలో అందజేస్తుండడంతో పాటు ప్రభుత్వం చెప్పిన అన్ని సర్వేలు పూర్తిస్థాయిలో చేసి ముందంజలో ఉండడంతో 2022, 2023, 2024 సంవత్సరాల్లో వరుసగా మూడుసార్లు సేవా వజ్ర అవార్డు దక్కింది. సేవలకు గుర్తింపు లభించడం చాలా సంతోషంగా ఉంది.

– తలాడ వెంకటరమణ, గడసాం వలంటీర్, దత్తిరాజేరు మండలం.

అదృష్టంగా భావిస్తున్నాం...



సీఎం జగన్ వలంటీర్ వ్యవస్థతో ప్రజలకు పాలన చేరువ చేశారు. నేను కూడా అందులో భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నాం. గతేడాది సేవావజ్రగా ఎంపికయ్యాను. ఈఏడాది కూడా సేవా వజ్రకు ఎంపిక కావడం ఆనందంగా ఉంది. జగనన్నను మరోసారి సీఎం చేసుకుంటాం. వలంటీర్లకు ప్రజల్లో మంచి గుర్తింపు, గౌరవం ఉంది.

– బొబ్బిలి ఎర్నమ్మ, వలంటీర్, ఓబలయ్యపాలెం,వేపాడ మండలం

అవినీతి రహిత పాలన

వేపాడ: సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నెలకొల్పిన సచివాలయ, వలంటీర్ వ్యవస్థల ద్వారానే రాష్ట్రంలో అవినీతి రహిత పాలన సాధ్యమైందని ఎస్. కోట ఎమ్మెల్యే కడు బండి శ్రీనివాసరావు అన్నారు. ఎంపీడీఓ జి.ఉమ అధ్యక్షతన మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం 'వలంటీర్లకు వందనం' కార్యక్రమం నిర్వహించారు. అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వలంటీర్లను సన్మానించి, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులందరికీ వలంటీర్లు ఇంటిముంగిటకే అందిస్తున్నారని, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ప్రతీ నెలా ఒకటో తేదీ ఉదయాన్నే తలుపుతట్టి పింఛన్లు అందిస్తున్నారన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ప్రజల కు పథకాలు మంజూరు చేసేందుకు జన్మభూమి కమిటీ సభ్యులు లంచాలు తీసుకునే వారని గుర్తుచేశారు. పాలనలో సీఎం జగన్ తీసుకున్న సంస్కరణలతో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని అన్నారు. పేదల భవిష్యత్ మరింత బాగుపడాలన్నా, వ్యవస్థలు సమర్థ వంతంగా పనిచేయాలన్నా మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేసుకోవాల్సి ఉందన్నారు. ఎంపీపీ సత్యవంతుడు, జెడ్పీటీసీ ఎస్.అప్పారావు, ఏఎంసీ చైర్‌పర్సన్ కస్తూరి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు జగ్గుబాబు, మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ, తహసీల్దార్ ప్రసన్నకుమార్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు, పలుగ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



వేపాడ: అవార్డులు అందుకున్న వలంటీర్లతో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, నాయకులు

మౌలిక సదుపాయాలకు అధిక ప్రాధాన్యం



గుర్ల: పున్నపురెడ్డిపేటలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ ప్రమీల



గజపతినగరం: సిమెంట్ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ కొండమ్మ

గుర్ల: గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని ఎంపీపీ పొట్నూరు ప్రమీల తెలిపారు. మండలంలోని పున్నపురెడ్డిపేటలో రూ.6 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, కాలువలను బుధవారం ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో మండల పరిషత్ నిధులతో పలు అభివృద్ధి పనులు చేయిస్తున్నామని వివరించారు. స్థానిక సర్పంచ్ పి.లక్ష్మి, ఉప సర్పంచ్ సత్యవతి, నాయకులు రామకృష్ణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రూ.3 లక్షలతో సీసీరోడ్ల నిర్మాణం

గజపతినగరం: స్థానిక ఎస్సీ, బీసీ కాలనీల్లో ఉపాధి హామీ నిధులు రూ.3 లక్షలతో సీసీ రోడ్లు నిర్మిస్తున్నామని గ్రామ సర్పంచ్ నరవ కొండమ్మ తెలిపారు. బుధవారం పూజలు చేసి రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. స్థానిక వైస్ సర్పంచ్ కర్రి రామునాయుడు, బోడసింగి వాసు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాతృభాషా దినోత్సవం



చీపురుపల్లి: డిగ్రీ కళాశాలలో తెలుగుతల్లి చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ప్రిన్సిపాల్ కృష్ణాజీ, అధ్యాపకులు, విద్యార్థులు

చీపురుపల్లి: స్థానిక ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు తల్లి చిత్రపటానికి ప్రిన్సి పాల్ డాక్టర్ పి.వి.కృష్ణాజీ , అధ్యాపకులు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మాతృ భాష ద్వారా వ్యక్తిత్వ వికాసం లభిస్తుందని స్పష్టం చేశారు. తెలుగు అధ్యాపకులు డాక్టర్ బి.విజయేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రమేష్ కుమార్, ఐక్యూఏసీ కో–ఆర్డినేటర్ కె.జ్వాలాముఖి, అధ్యాపకులు బి.గోవిందరావు, పి.మల్లేశ్వరరావు, ఏ.చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



శృంగవరపుకోట: తెలుగు ఉపాధ్యాయుడు చలంను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ధర్మవరం హైస్కూల్‌లో...

శృంగవరపుకోట: మండలంలోని ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు పి.శివాజీ నేతృత్వంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం బుధవారం నిర్వహించారు. తెలుగు ఉపాధ్యాయుడు జి.ఎస్.చలంను ఉపాధ్యాయులు సన్మానించారు. ఉపాధ్యాయుడు షేక్ రహీంలాల్ మాట్లాడుతూ ఈనెల 9వ తేదీ నుంచి 19వ తేదీ వరకు హైదరాబాద్‌లో బుక్‌ట్రస్ట్ నిర్వహించిన 36వ జాతీయ పుస్తక ప్రదర్శనలో స్థానిక తెలుగు ఉపాధ్యాయుడు చలం రచించిన 'మరోరేవు' నవలను ఆవిష్కరించారని చెప్పారు. అలాగే మరో గ్రంథాలయ ఉద్యమం మహాసభలో హైదరాబాద్‌లో ఆయన ప్రసంగించారని, ఆయన రచించిన తెలుగు పరిమళం 9వ తరగతి పాఠ్యాంశంగా వస్తోందన్నారు. చలం మన పాఠశాల ఉపాధ్యాయులు కావడం గర్వంగా ఉందన్నారు.

నేడు మండల పరిషత్ వేదిక ప్రారంభం

బొండపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో నిర్మించిన సమావేశాల వేదికను ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య గురువారం ప్రారంభించనున్నట్లు ఎంపీపీ చల్లా చలం నాయుడు బుధవారం తెలిపారు. అన్ని గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు, పీఏసీఎస్‌ల చైర్మన్‌లు, కార్పొరేషన్ డైరెక్టర్లు హాజరు కావాలని కోరారు.

ఉత్సాహంగా ఎడ్ల, గుర్రాల పరుగు ప్రదర్శన



పరుగు ప్రదర్శనలో దౌడు తీస్తున్న గుర్రం

వేపాడ: మండలంలో ఆకుల సీతంపేట గ్రామంలో వివేకానంద స్వాములవారి (సాధుబాబు) తీర్థం సందర్భంగా బుధవారం సాయింత్రం నిర్వహించిన ఎడ్ల, గుర్రాల పరుగు ప్రదర్శన ఉత్సాహంగా సాగింది. గుర్రాల పరుగు ప్రదర్శనలో 12 గుర్రాలు పాల్గొనగా... దేవరాపల్లికి చెందిన లక్కీ గుర్రం ప్రథమస్థానంలో నిలిచి రూ.15 వేల నగదు బహుమతి గెలుచుకుంది. ద్వితీయ స్థానంలో కొట్యాడకు చెందిన సింగపూర్ సత్యనారాయణ గుర్రం నిలిచి, రూ. 12 వేల నగదు బహుమతి కైవసం చేసుకుంది. ఎడ్ల పరుగు ప్రదర్శనలో 10 జతల ఎడ్లు పాల్గొన్నాయి. వీటిలో వల్లంపూడికి చెందిన సిద్ధి వినాయక ఎడ్లు ప్రథమ స్థానంలో నిలిచి రూ. 20 వేల నగదు బహుమతి గెలుచుకున్నాయి. విజేతలకు గ్రామపెద్దలు బహుమతులు అందజేశారు. ఎంపీపీ సత్యవంతుడు, వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు, ఇతర ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు సాధుబాబు విగ్రహాన్ని దర్శించుకున్నారు.

నేడు సచివాలయ భవనం ప్రారంభం

కొత్తవలస: కొత్తవలస మేజర్ పంచాయతీలోని రాజపాత్రునిపాలెంలో సచివాలయం–5 నూతన భవనాన్ని గురువారం ఉదయం ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ప్రారంభించనున్నారని పీఆర్ డీఈ సీహెచ్.నాయుడు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. సచివాలయ భవనాన్ని రూ.38 లక్షలతో నిర్మించినట్లు పేర్కొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది హాజరు కావాలని కోరారు.

రాయితీపై వ్యవసాయ పరికరాలు

వేపాడ: నీటి వసతి ఉన్న సన్న, చిన్నకారు రైతులు ప్రభుత్వం రాయితీపై బిందు, తుంపర సేద్యం వ్యవసాయ పరికరాలను మంజూరు చేస్తోందని ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని కొండగంగుబూడి రైతు భరోసా కేంద్రాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా డ్రిప్ ఇరిగేషన్‌పై అవగాహన కల్పించారు. పరికరాలు కావాల్సిన రైతులు ఆర్బీకేలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రైతుభరోసా కేంద్రం సిబ్బంది, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మా మహామాయ విస్తరణకు ప్రజాభిప్రాయం



పరిశ్రమ విస్తరణ గురించి అధికారులకు వివరిస్తున్న కర్మాగారం ఎండీ అశోక్‌అగర్‌వాల్ తదితరులు

లక్కవరపుకోట: మండలంలోని రెల్లిగౌరమ్మపేట గ్రామ సమీపంలో గల మా మహామాయ ఇండస్ట్రియల్ లిమిటెడ్ కర్మాగారం విస్తరణకు గ్రామ సమీపంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.డి.అనిత ఆధ్వర్యంలో బుధవారం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. రెల్లిగౌరమ్మపేట, శ్రీరాంపురం, లింగంపేట, జమ్మాదేవిపేట గ్రామాలకు చెందిన వారు తమ అభిప్రాయాలను తెలిపారు. ముందుగా కర్మాగారం ఎంతమేర విస్తరణ చేయబోతున్నారో, పర్యావరణ పరిరక్షణ, ఉపాధి అవకాశాలు, సంక్షేమం, వైద్యం తదితర ప్రతిపాదిత అంశాలను యాజమాన్య ప్రతినిధి వివరించారు. ప్రస్తుతం కర్మాగారం సుమారు వంద ఎకరాల్లో ఉందని అదనంగా 30 ఎకరాల్లో విస్తరణ చేయనున్నట్లు తెలిపారు. ఈ స్థలంలో వపర్‌ప్లాంట్, పిలెట్స్ ప్లాంట్, డీఆర్ఐ ప్లాంట్ నిర్మిస్తామని వివరించారు.

స్థానికులకు ఉపాధి లేదు

స్థానికులు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న కర్మాగారాల వల్ల తీవ్రమైన కాలుష్యం బారిన పడుతున్నామని, ఆరోగ్యాలు క్షీణిస్తున్నాయని, పంటలు కూడా సక్రమంగా పండడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కర్మాగారం స్థాపించిన సమయంలో యాజమాన్యం ప్రతిపాదించిన అంశాలు పూర్తిగా విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి అవకాశాలు కూడా అంతంత మాత్రంగానే స్థానికులకు కల్పిస్తున్నారన్నారు. అభివృద్ధికి మేము వ్యతిరేకులం కాదని అభివృద్ధితో పాటు ఆరోగ్యం, పర్యావరణం, సంక్షేమం, ఉపాధి అవకాశాలు మెరుగు పరచాలని డిమాండ్ చేశారు.

యాజమాన్యం ప్రతిపాదనలు అమలు చేయాలి

అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి అనిత మాట్లాడుతూ పరిశ్రమల స్థాపన వల్ల ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని, అభివృద్ధి జరుగుతుందన్నారు. పరిశ్రమ స్థాపన సమయంలో యాజమాన్యం ప్రతిపాదించిన ప్రతి అంశాన్ని కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న కర్మాగారాల వల్ల వెలువడే కాలుష్యంపై విచారణ జరిపిస్తామని నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కాలుష్య నియంత్ర జోనల్ అధికారి ప్రసాద్‌రావు, పొల్యూషన్ ఈఈ సరిత, మా మహామాయ కర్మాగారం మేనేజింగ్ డైరెక్టర్ అశోక్‌అగర్‌వాల్, జెడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మి, తహసీల్దార్ ప్రసాదరావు, డిప్యూటీ తహసీల్దార్ రాజేష్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యసేవలు అందించాలి

- డీఎంహెచ్ఓ భాస్కరరావు



వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహిస్తున్న డీఎంహెచ్ఓ భాస్కరరావు

చీపురుపల్లి: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల(పీహెచ్‌సీ)కు చికిత్స కోసం వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి(డీఎంహెచ్ఓ) భాస్కరరావు వైద్య సిబ్బందికి సూచించారు. మండలంలోని కర్లాం పీహెచ్‌సీలో బుధవారం ఆయన ఆకస్మిక తనిఖీలు చేశారు.రికార్డులు, వైద్య సేవలు, రిజిస్టర్ల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం పీహెచ్‌సీ సిబ్బందితో సమావేశమయ్యారు. పీహెచ్‌సీల ద్వారా నాణ్యమైన వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వం అన్ని పీహెచ్‌సీల్లో మౌలిక వసతులు కల్పించిందన్నారు. నాడు–నేడు కార్యక్రమం ద్వారా పీహెచ్‌సీలను ప్రభుత్వం అభివృద్ధి చేసిందని చెప్పారు. పీహెచ్‌సీకి వచ్చే ప్రతీ రోగికి సంబంధించిన వివరాలను ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు(ఈహెచ్ఆర్)ల్లో ఆన్‌లైన్ విధానంలో నమోదు చేయాలని చెప్పారు. అలాగే మాతృశిశు సంరక్షణ(ఎంసీహెచ్) వైద్యసేవలు సక్రమంగా అందించాలన్నారు. మాతా, శిశు మరణాలు సంభవించకుండా గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని, అత్యవసరమైన వ్యాక్సిన్‌లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. వ్యాక్సిన్ కొరత రాకుండా చూసుకోవాలని చెప్పారు. డీఎంహెచ్ఓ వెంట పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ సువర్ణ ఉన్నారు.

ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాం...

- 'గ్రామసందర్శన'లో ఎమ్మెల్యే కడుబండి



రామస్వామిపేటలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు, నాయకులు

వేపాడ: ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీల్లో 99 శాతం సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు చెప్పారు. మండలం లోని రామస్వామిపేటలో సర్పంచ్ వడ్లమాని శర్మ ఆధ్వర్యంలో బుధవారం 'గ్రామసందర్శన' నిర్వహించారు. ఎమ్మెల్యే గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో నాడు–నేడు కార్యక్రమంలో భాగంగా పాఠశాలను అభివృద్ధి చేశామని చెప్పా రు. అలాగే జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా రూ.15 లక్షలతో కొన్ని ఇళ్ల కు తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేశామని, మరో రూ.20 లక్షలతో మిగిలిన గృహలకు కుళాయిలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. సంక్షేమం, అభివృద్ధికి సీఎం జగన్ సమప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. డీసీసీబీ చైర్మన్ చినరాము నాయుడు, ఎంపీపీ సత్యవంతుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జగ్గుబాబు, ఏఎంసీ చైర్‌పర్సన్ కస్తూరి, మండల జేసీఎస్ కన్వీనర్ బి.శ్రీను, వైఎస్సార్‌సీపీ మండల యూత్ అధ్యక్షుడు యు.శ్రీనివాసరావు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వలంటీర్లతో సమావేశం

బొద్దాం గ్రామంలో ఆతవ, పాటూరు, బొద్దాం, సోంపురం, రామస్వామిపేట సచివాలయాల పరిధివలంటీర్లతో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు బుధవారం సమావేశమయ్యారు. ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, వాటి ద్వారా చేకూరిన లబ్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రభుత్వంపై టీడీపీ, జనసేన, ఎల్లోమీడియా చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని చెప్పారు.

నేడు 'వలంటీర్లకు వందనం'

బొండపల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో 'వలంటీర్లకు వందనం' కార్యక్రమం గురువారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీ డీఓ ఎస్.హరిహరరావు బుధవారం తెలిపారు. అతిథిగా ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య హాజరై వలంటీర్లను సన్మానిస్తారని పేర్కొన్నారు. మండల అధికారు లు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

విజయవంతం చేయండి

గంట్యాడ: మండలంలోని కొండతామరపల్లి గ్రామంలోని కల్యాణ మండపంలో గురువారం మధ్యాహ్నం 2:30 గంటలకు మండలస్థాయి 'వలంటీర్లకు వందనం' కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ భవాని తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో ఎంపీడీఓ భవాని, జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్ బుధవారం సమావేశం నిర్వహించారు. జైహింద్‌కుమార్ మాట్లాడుతూ కార్యక్రమానికి గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు. వలంటీర్లకు సేవా వజ్ర, సేవారత్న, సేవామిత్ర పురస్కారాలు అందజేసి, సన్మానించనున్నట్లు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

కొత్తవలసలో...

కొత్తవలస: స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో 'వలంటీర్లకు వదనం' కార్యక్రమం గురువారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వై.రమణయ్య బుధవారం ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు హాజరై, వలంటీర్లను సన్మానిస్తారని పేర్కొన్నారు.